1 St
Happy Work Anniversary.
Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 133 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 27 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 133 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 27 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN



# ఆర్వోబీలతో మహార్దశ

**ఆర్‌వోబీ నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్**

**ఏపీలో టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత.. పలు ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే.**

**కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు లభిస్తున్నాయి.**

గుంటూరు

ఏపీలో కొత్తగా మరో ఆర్‌వోబీ నిర్మాణం కానుంది. ఏపీలో టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత.. పలు ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు లభిస్తు?న్నాయి. ఈ క్రమంలోనే కేంద్రం నుంచి ఏపీకి మరో గుడ్ న్యూస్ అందింది. మంగళగిరిలో ఆర్‌వోబీ నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.129.18 కోట్లతో మంగళగిరి ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఆ మేరకు నిధులు మంజూరు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. మంగళగిరిలో ఆర్‌వోబీ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైల్వే శాఖను ఇటీవల అభ్యర్థించారు. కేంద్ర మంత్రి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ.. మంగళగిరిలో నాలుగు వరుసల ఆర్‌వోబీ నిర్మాణానికి అనుమతులు, నిధులు మంజూరు చేసింది.గుంటూరులోని గడ్డిపాడు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సైతం రైల్వేశాఖ ఇటీవల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. గడ్డిపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 107.79 కోట్లు మంజూరు చేసింది. రైల్వే గేటు కారణంగా ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో విజయవాడవైపు వెళ్లే వారికి నిరీక్షణ తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ఆర్‌వోబీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. గుంటూరు-నంబూరు రైల్వేస్టేషన్ల మధ్య గడ్డిపాడు వద్ద నాలుగు వరుసలుగా దీనిని నిర్మిస్తారు. ఈ ఆర్వోబీ నిర్మాణం పూర్తయితే పేరేచర్ల నుంచి విజయవాడ వెళ్లేవారికి అనుకూలంగా ఉంటుంది. అలాగే హైదరాబాద్, నరసరావుపేట, పల్నాడు నుంచి వచ్చే భారీ వాహనాలను గుంటూరులోకి రాకుండా దారి మళ్లించేందుకు వీలవుతుంది.మరోవైపు గుంటూరులో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు శంకర్ విలాస్ పైవంతెనతో పాటుగా ఆర్వోబీల నిర్మాణం చేపడతామని ఎన్నికల సమయంలో పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఇక ఇచ్చిన హామీ ప్రకారం కేంద్ర సహాయ మంత్రి హోదాలో నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలోనే ఇప్పటికే గుంటూరు శంకర్‌విలాస్ ఫ్లైఓవర్‌కు ఇటీవల రూ. 98 కోట్లు మంజూరు చేయించారు.



## ఇఫ్తార్ విందుకు హాజరైన వైఎస్ జగన్

విజయవాడ: రంజాన్ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎన్‌ఏసీ కల్యాణ మండపంలో జరుగుతున్న ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు వైఎస్ జగన్ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

# వారికి పూర్తి స్థాయి అధికారాలు



- రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాం
- పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుంది
- ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలి
- థియారిటికల్‌గా కాకుండా కలెక్టర్లు క్రియేటివ్‌గా ఆలోచించాలి
- శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి
- కమ్యూనిస్టులు 30 ఏళ్ల కిందట నన్ను తిట్టారు.. నా ఆలోచనలపై ఇప్పుడు పొగుడుతున్నారు

అమరావతి

రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికారులకు పూర్తిస్థాయిలో అధికారాలు డెలిగేట్ చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు - మిగతా3లో



## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ

- తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జి
- అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి
- వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం
- దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుంది

# హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య



పిఠాపురం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి - మిగతా3లో



## లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు

- నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా
- నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారు
- 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదు
- కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం

- ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా
- ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారు



అమరావతి

దీపం-2 పథకం లో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోంద న్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ - మిగతా3లో

# వారికి పూర్తి స్థాయి అధికారాలు

-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హెూటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు.

ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇన్‌చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారురర. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

కలెక్టర్లు థియారిటికల్‌గా కాకుండా క్రియేటివ్ గా మాత్రమే ఆలోచించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో జరుగుచున్న కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తిస్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిష్కరించ దగిన సమస్యల మినహా పాలసీ విధానాలకు సంబంధించిన సమస్యలను మాత్రమే ప్రభుత్వం దష్టికి తేవాలి. రాష్ట్ర మానవనుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో వర్చుల్ టీచింగ్ విధానం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ప్రస్తుతం 80% పాఠశాలల్లో మాత్రమే అమరవుతున్నదని, మిగిలిన 20% పాఠశాలలో కూడా ఈ విధానాన్ని అమలులోకి తేవాలి. జోన్%-%5 లోని శ్రీ సత్య సాయి, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివద్ధికి విస్తత అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలి. ఈ ఏడాది నవంబర్ మాసంలో జరుగునున్న శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించే విధంగా చర్య చేపట్టాలి. నా ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది..

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు...ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ ప్రస్తావించిన కూనంనేని. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో ఎమ్మెల్యే కూనంనేని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై సీఎం చంద్రబాబు ప్రస్తావిస్తూ ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యునిస్టులు నాపై విరుచుకుపడ్డారు...నాపై విమర్శలు చేశారు. ఇప్పుడు తెలంగాణలో శాసనసభ్యుడు మాట్లాడుతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ స్టేట్మెంట్ ఇచ్చారు అని చంద్రబాబు గుర్తు చేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం

-మొదటిపేజీ తరువాయి

నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు.

**పట్టణ ప్రాంతాల్లో..**

పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాడేండ్ల అన్నారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

**ప్రతి ఏడాది**

ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై (01), ఆగష్టు %-%నవంబర్ (01), డిసెంబర్ %-%మార్చి (01) నెలల మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చునని, ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు.

**ఎలా పొందవచ్చంటే..**

రేషన్‌కార్డు ఉన్న గ్యాస్ వినియోగదారులంతా ఫ్రీ గ్యాస్? సిలిండర్ పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లింక్ అయ్యాయో లేదో చూసుకోవాలి. బ్యాంకు అకౌంట్ యాక్టివ్‌లో లేకపోతే వెంటనే పునరుద్ధరించుకోవాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ ప్రారంభం నుంచి అధికార యంత్రాంగం మండలాల వారీగా లబ్ధిదారులను చాలా వరకు అప్రమత్తం చేయడంతో ఎక్కువ శాతం మంది ఇప్పటికే లబ్ధి పొందారు. ఫ్రీ గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి నిర్ణీత వ్యవధిలో సొమ్ము వారి బ్యాంక్? అకౌంట్?లో జమ అవుతుంది. పలువురికి సాంకేతిక కారణాలతో డబ్బులు అకౌంట్?లో పడలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలి ఫ్రీ గ్యాస్ సిలిండరు పొందని వారు ఉంటే వెంటనే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## స్వరూపానందకు వారం రోజులు గడువు

**విశాఖపట్టణం :** విశాఖ శ్రీ శారదా పీఠం వ్యవహారం ఎంతవరకు వచ్చింది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వరూపానంద స్వామి కనిపించడం మానేశారా? స్వామి కబ్జాల వ్యవహారం బయటకు వస్తోందా? బయటకు రావడం కంటే సైలెంట్‌గా ఉండడమే బెటరని అంచనాకు వచ్చారా? మరి జీవీఎంసీ నోటీసులకు స్పందన లేకుంటే కూల్చివేతలు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.వైసీపీ రూలింగ్‌లో రాజభోగం అనుభవించిన వారిలో శ్రీ శారదా పీఠం స్వరూపానంద స్వామి ఒకరు. భక్తుల మాట కాసేపు పక్కనబెడితే ఆయన ఆశీర్వాదం కోసం రాజకీయ నేతలు, అధికారులు తెగ తిరిగేవారు. అయినా స్వామి జగన్, కొందరు మంత్రులకు మాత్రమే కనిపించేవారు. ఆ తర్వాత ప్రత్యేకంగా కొందరితో మాత్రమే మాట్లాడేవారు.వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఆక్రమించుకున్నారని స్వామిపై ఆరోపణలు లేకపోలేదు. దీనికితోడు స్వామికి ప్రత్యేకంగా భద్రత సైతం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు బాగా పరిపాలన చేస్తారంటూ రెండు ముక్కలు మాట్లాడారు. ధనుర్మాసం పూజలంటూ బయటకు వెళ్తానన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో సెటిలవుతానని చెప్పుకొచ్చారు.చివరకు స్వామి పత్తా లేకుండా పోయారు. ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలీదు. స్వామి కోసం చాలామంది భక్తులు ఎదురు చూస్తున్నారు. స్వామి ఆశీర్వాదం తీసుకుంటే మంచి జరుగుతుందని కొందరు నమ్ముతారు. కూటమి వచ్చాక ఆయన భద్రతను పూర్తిగా తొలగించింది. ఇప్పుడు స్వామి కూడబెట్టిన ఆస్తులపై దృష్టిపెట్టింది.తాజాగా విశాఖ శ్రీ శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ నోటీసులు ఇచ్చారు. రెవెన్యూ అధికారుల సర్వేలో 22 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్లు గుర్తించారు. అందులో శాశ్వత కట్టడాలు నిర్మించారు. వాటిని వారంలోగా తొలగించాలని నోటీసులో ప్రస్తావించారు అధికారులు. లేకుంటే తామే కూల్చివేస్తామని మఠం మేనేజర్‌కి వాటిని అందజేశారు.తొలగింపుకు అయ్యే ఖర్చు శారదాపీఠం నుంచే వసూలు చేస్తామన్నారు. చిన ముషిడివాడలో శ్రీశారదా పీఠం ఉంది. అందులో దాదాపు 22 సెంట్ల భూమి ప్రభుత్వ స్థలం ఉంది. అందులో 203 చదరపు గజాల స్వయం జ్యోతి మండపం ఉంది. 13 గజాల స్థలం సర్వే సంఖ్య 90లో ఉంది. మిగిలిన స్థలం సర్వే సంఖ్య 91/9లో వుడా లేఅవుట్‌కి సంబంధించిన ఓపెన్ స్పేస్‌లో ఉంది.190 చదరపు గజాల ప్రాంతంలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, వుడాకి సంబంధించి ఓపెన్ స్పేస్ ఉంది. ఓవరాల్‌గా చూస్తే శారదా పీఠంలో 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయి. అందులో కొంత ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం నోటీసులపై స్వామి నుంచి ఎలాంటి రియాక్షన్ లేదు. రేపో మాపో స్వరూపానందకు సంబంధించి ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# పోసాని ఎక్కే గుమ్మం... దిగే గుమ్మం

**విజయవాడ :** పోసాని కృష్ణమురళికి బెయిల్ లభించింది. కానీ ఆ ఆనందం ఆయనకు ఎక్కువ రోజులు నిలవలేదు. ప్రతి సోమవారం తో పాటు గురువారం సిఐడి కార్యాలయానికి వచ్చి సంతకాలు చేయాల్సి ఉంది. సిఐడి కోర్టు బెయిల్ ఇచ్చినప్పుడే ఈ షరతు పెట్టింది. దీంతో పోసాని కృష్ణ మురళికి బెయిల్ అయితే లభించింది కానీ.. కేసుల నుంచి విముక్తి కలిగేలా కనిపించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. గత నెల 26న ఆయన అరెస్ట్ అయ్యారు. కేసుల మీద కేసులు నమోదయ్యాయి. కస్టడీల మీద కస్టడీలు కొనసాగాయి. చివరకు 24 రోజుల అనంతరం ఆయన జైలు నుంచి విముక్తి పొందారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు పోసాని కృష్ణ మురళి. ఫోటో మార్ఫింగ్ చేసి సైతం ఆయన కామెంట్స్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. తొలుత ప్రకాశం జిల్లా పోలీసులు గత నెల 26న హైదరాబాదులో కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. అది మొదలు ఆయనపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రకాశం, కర్నూలు, గుంటూరు జిల్లా జైలులకు తరలిస్తూ ఆయన కస్టడీ 24 రోజులు పాటు కొనసాగింది. కొద్ది రోజుల కిందట అన్ని కేసులలో ఆయనకు బెయిల్ లభించింది. కానీ ఇంతలో సిఐడి పీటి వారెంట్ ఇచ్చింది. దీంతో పోసానిని కర్నూలు నుంచి గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. అయితే న్యాయస్థానంలోనే తనకు ఆరోగ్యం బాగా లేదంటూ పోసాని కృష్ణ మురళి కన్నీటి పర్యాంతం అయ్యారు. అయినా సరే అప్పట్లో న్యాయస్థానం ఆయన రిమాండ్ ను కొనసాగించింది.ఈ నెల 21న పోసాని కృష్ణ మురళి సిఐడి కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. రెండు లక్షల పూచికత్తుతో ఆయనకు బెయిల్ ఇచ్చింది కోర్టు. ప్రతి సోమ, గురువారాల్లో సిఐడి కార్యాలయానికి వచ్చి సంతకం చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మీడియాతో కేసుల గురించి అస్సలు మాట్లాడకూడదు అని సూచించింది. అదే సమయంలో పోసాని కృష్ణ మురళికి సిఐడి విచారణకు సహకరించాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోసాని కృష్ణ మురళికి ఉపశమనం దక్కలేదని తేలిపోయింది. తదుపరి కొనసాగింపు కూడా ఉంటుందని స్పష్టమైంది.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోసాని కృష్ణ మురళి వైయస్సార్ కాంగ్రెస్



పార్టీలో కాస్త యాక్టివ్ గానే కనిపించారు. అయితే ఉన్నట్టుండి ఆయన ఓ రోజు కీలక ప్రకటన చేశారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఇకనుంచి రాజకీయాలు మాట్లాడనని కూడా చెప్పుకొచ్చారు. అయితే గతంలో పోసాని కృష్ణ మురళి చేసిన కామెంట్స్ ను టిడిపి, జనసైనికులు మరిచిపోలేదు. అందుకే పాత కేసులు తెరపైకి వచ్చాయి. పోసాని అరెస్టు జరిగింది. ఆయనకు బెయిల్ లభించింది. అయితే అది మనశ్శాంతి లేని బెయిల్ అని తేలిపోయింది. సో మున్ముందు పోసాని వ్యవహార శైలి బట్టి కేసుల తీవ్రత ఉంటుందని విశ్లేషకులు సైతం తేల్చి చెబుతున్నారు.

ఇక పీకల్లోతు కష్టాల్లో బోరుగడ్డ

బోరుగడ్డ అనిల్ కుమార్(విషయంలో హైకోర్టు తీవ్ర వ్యాఖ్యానాలు చేసింది. ఆయన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో బోరుగడ్డ మరోసారి కేసుల ఉచ్చులో పడాల్సి వచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో కూటమినేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడేవారు బోరుగడ్డ. వ్యక్తిగత కామెంట్లకు సైతం వెనుకడుగు వేసే వారు కాదు. చాలా రకాలుగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్ లపై వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబ పరంగా కూడా విమర్శలు చేశారు. అనుచిత వ్యాఖ్యలు కొనసాగించారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు చుక్కలు కనిపిస్తున్నాయి. తాజాగా కోర్టు ధిక్కరణ కింద కూటమి ప్రభుత్వానికి ఆయన అస్త్రం అందించారు. దానిపైనే కేసులు నమోదు కావడంతో ఆయన హైకోర్టు ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది.రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండేవారు బోరుగడ్డ. ఆ సమయంలో తన తల్లికి అనారోగ్యం ఉందంటూ ఆయన మధ్యంతర బెయిల్ పొందారు. అయితే సకాలంలో రాజమండ్రి జైల్లో తిరిగి లొంగిపోలేదు. అదే ఇప్పుడు ఆయనకు ఇబ్బందికరంగా మారింది. పోలీసులు అనిల్ కుమార్ పై హైకోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు బోరుగడ్డ ఎందుకు సకాలంలో జైల్లో లొంగి పోలేదని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో బోరుగడ్డ ఇరకాటంలో పడినట్లు అయ్యింది. వాస్తవానికి బోరుగడ్డ లొంగి పోవాల్సింది ముందు రోజు సాయంత్రం. కానీ ఆయన తరువాత రోజు ఉదయం రాజమండ్రి జైలుకు వచ్చి సరెండర్ అయ్యారు. దీంతో రాజమండ్రి జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. బోరుగడ్డకు నోటీసులు జారీ చేసింది.బోరుగడ్డ లొంగిపోవడం వెనుక పెద్ద ఎపిసోడ్ నడిచింది. తన తల్లి అనారోగ్యానికి సంబంధించి సమర్పించిన డాక్టర్ ధృవీకరణ పత్రం ఫేక్ అని పోలీసులు గుర్తించారు. వెంటనే వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణలో ఉండగానే.. బెయిల్ గడువు ముగిసింది. ఇంతలోనే తనకు బెయిల్ పొడిగించాలని మరోసారి బోరుగడ్డ కోర్టును ఆశ్రయించారు. దీనిపై సైతం కోర్టు విచారణ చేసింది. కానీ పోలీసులు బలమైన ఆధారాలు సమర్పించడంతో బెయిల్ పొడిగించడం కుదరదని తేల్చి చెప్పింది. అంతేకాదు ఎక్కడున్నా సరే.. అత్యవసరంగా వచ్చి అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. దీంతో జైలు అధికారుల ముందు లొంగిపోయారు బోరుగడ్డ. కానీ ఆయనపై పోలీసులు నమోదు చేసిన నకిలీ డాక్టర్ సర్టిఫికేట్ కేసు సహా.. హైకోర్టును తప్పుదోవ పట్టించారన్న కేసులు మాత్రం విచారణలో ఉన్నాయి. తాజాగా వీటిపై విచారణ జరిపిన కోర్టు.. బూరుగడ్డ వంటి వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమని.. ఇలాంటి వారిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది.ప్రధానంగా తప్పుడు డాక్టర్ సర్టిఫికెట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై విచారణ నివేదికలను సీల్డ్ కవర్లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. నిర్దేశించిన సమయంలోపు జైలు అధికారుల ముందు ఎందుకు హాజరు కాలేదు వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసింది కోర్టు. దీనిపై ప్రత్యేకంగా పిటిషన్ వేయాలని.. కేసు నమోదు చేయాలని ఆదేశించడం గమనార్హం.

# పాస్టర్ ప్రవీణ్ హత్య.. ప్రమాదమా

**రాజమండ్రి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. క్రైస్తవ మత ప్రచారకుడిగా, బోధకుడుగా ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా సుపరిచితుడు. అలాంటి వ్యక్తి సడన్ గా చనిపోయారనే వార్త క్రైస్తవ సమాజం నమ్మలేకపోతోంది. అదే సమయంలో ఆయనది అనుమానాస్పద మృతిగా తేలడం ఇక్కడ సంచలనంగా మారింది.ప్రవీణ్ పగడాల విజయవాడనుంచి రాజమండ్రి వెళ్లి, రాజమండ్రి నుంచి రాజానగరం వెళ్లేటప్పుడు బుల్లెట్ పై వెళ్తూ రోడ్డుపక్కన చనిపోయి పడి ఉన్నారు. స్థానికులు కొందరు ఆవైపుగా వెళ్తూ ఆయన మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన డెడ్ బాడీ చూసినవారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆయన్ని ఎవరో చంపి పడివేసి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి. ఆయన మృతదేహంపై గాయాలున్నాయని, పెదాలపై కూడా గాయాలున్నాయని, రాడ్డుతో కొట్టినట్టు గాయాలు కనపడుతున్నాయని అంటున్నారు. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించగా అక్కడ క్రైస్తవ సోదరులు ధర్నా చేపట్టారు.ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన అభిమానులు, క్రైస్తవులు రాజమండ్రిలో ధర్నా చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాదులు ఆయన్ని చంపి ఉంటారని వారు అంటున్నారు. గంటలతరబడి రోడ్డుపై ఆందోళన చేస్తున్నా.. తమని ఎవరూ పట్టించుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు. గతంలో ఆయన్ను చాలామంది బెదిరించేవారని, ఆయనపై దాడి చేస్తామని కూడా హెచ్చరించారని అంటున్నారు. ఇటీవల ప్రవీణ్ పగడాల కూడా తనపై దాడి జరిగే అవకాశం ఉందని అనుమానించారని, దానిపై ఆయనే ఒక వీడియో పోస్ట్ చేశారని చెబుతున్నారు. తనకు ప్రాణ భయం ఉందని ప్రవీణ్ పగడాల చెప్పినా కూడా పోలీసులు ఆయనకు రక్షణ కల్పించలేకపోయారని క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు - కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ.. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల.. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్



పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని స్నేహితులు, అనుచరులు, కొంతమంది పాస్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఘటనాస్థలికి వరకూ మొత్తం సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై వస్తున్న అనుమానాలపై విచారణ చేయాలని టీడీపీ నేత, మహాసేన రాజేష్ సైతం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ప్రవీణ్ పగడాల క్రైస్తవ మత బోధకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనుచరుల్ని సంపాదించుకున్నారు. కడప జిల్లాతో ఆయనకు అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో నివశిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోధనకోసం ఆయ అప్పుడప్పుడు వివిధ ప్రాంతాలకు వస్తుంటారు. ఈ క్రమంలో రాజమండ్రి వద్ద కార్యక్రమాలకు వచ్చిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు తెలుస్తోంది.ప్రవీణ్ పగడాల మృతిపై పలువురు క్రైస్తవ మత ప్రచారకులుగ్ర్భ్బాంతి వ్యక్తం చేశారు. ఒకప్పిటి సినీ హీరో, ప్రస్తుతం మత ప్రచారకుడిగా ఉన్న రాజా కూడా ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించారు. ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ప్రవీణ్ మృతి బాధాకరం అని అన్నారు. ఆయన లేని లోటు తీరదని, భౌతికంగా మాత్రమే ఆయన క్రైస్తవ సమాజానికి దూరమయ్యారని చెప్పారు. ఆయన కుటుంబం కోసం ప్రార్థన చేయాలంటూ పిలుపునిచ్చారు.ప్రవీణ్ పగడాల మరణంపై పోలీసులు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఆయన డెడ్ బాడీని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్ కోసం తరలించారు. ఈ విషయంలో పోలీసుల నుంచి ప్రకటన విడుదలైతే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. అప్పటి వరకు ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా ధృవీకరించలేం, అదే సమయంలో అది హత్య అనేది కూడా నిర్ధారించలేని పరిస్థితి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలయ్యేలా పనిచేయాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)
క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే, పి జి ఆర్ ఎస్, పలు రెవెన్యూ అంశాలపె జిల్లాలోని ఆర్డీవోలు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లతో జిల్లాలోని తహసీల్దార్లతో, జిల్లాలోని ఆర్ఎస్డీటీలు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్ల తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా తహసీల్దార్లు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమం పటిష్టంగా జరిగితే భూ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. మండల సర్వేయర్లు, గ్రామ సర్వేలుహద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ యజమానికి ముందుగా రీ సర్వే గురించి తెలియజేయాలని సూచించారు. సర్వేలో తప్పులు లేకుండా అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను

5



# భగ్గుమంటున్న ఒంగోలు

## 11 గంటలకే గొడుగులు పట్టాల్సిన పరిస్థితి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)
రాష్ట్రంలో మధ్యాహ్నం అయ్యే సరికి ఎండ, వేడి గాలుల తీవ్రత రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి. బుధవారం ఉదయం 11 గంటలకే ఒంగోలులో ఎండ తీవ్రత అధికం అయ్యింది. ప్రజలు బయటకెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. భానుడి భగభగలు జిల్లాలో పెరుగుతూనే ఉన్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే వీలుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులకు గురికాకుండా తలకు టోపి పెట్టుకోవాలి, రూమాలు కట్టుకోవాలి, గొడుగును ఉపయోగించాలి. ఎక్కువగా మంచి నీరు, మజ్జిగ, గ్లూకోజ్, నిమ్మరసం, కొబ్బరి నీరు తాగాలని ఏపీ విపత్తుల శాఖ హెచ్చరిస్తుంది...

(ఉబ్బా అశోక్,
షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్,
ప్రకాశం)



4

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన చర్యలు

## అల్లర్లు, గొడవలు సృష్టించాలని చూస్తే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)
జిల్లాలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్టెడ్ మెంబర్, ఉపసర్పంచ్ స్థానాలకు రేపు గురువారం జరుగనున్న ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో 2 ఎంపీపీలు, 1 వైస్ ఎంపీపీ, 1 కో ఆప్టెడ్ మెంబర్, 4 ఉపసర్పంచ్ స్థానాలు ఉప సర్పంచ్ లు త్రిపురాంతకం మండలం, మిట్టపాలెం గ్రామం, టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామం, కంభం మండలం తురిమెల్ల గ్రామం, కొండపి మండలం పెరిదేపి గ్రామాల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిమిత్తం మార్కాపురం ఎంపీపీ- మార్కాపురం సీఐ, త్రిపురాంతకం ఎంపీపీ దర్శి డిఎస్పీ, వైస్ ఎంపీపీ పుల్లల చెరువు, కో ఆప్టెడ్ మెంబర్‌లకు మార్కాపురం డిఎస్పీను, ఉపసర్పంచ్‌లకు స్టేషన్ ఎస్సైలను ఇంచార్జి నియమించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాల ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి ఎస్పీ తెలియచేసారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి డిఎస్పీ లు, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది తో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తుంటారని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇంచార్జి అధికారులకు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100, 112 కు సమాచారం అందింస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ దామోదర్ అన్నారు.

# వెలుగు కథనంతో వ్యవసాయశాఖలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ దినస్

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 26)
ఈ నెల 20వ తేదీన షణ్ముఖ వెలుగు దినపత్రికలో " స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులకు వర్తించదా" అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. కొండపి వ్యవసాయశాఖ కార్యాలయం అంతా చెత్తా, చెదారాలు, డిస్పోజల్ గ్లాసులు, ఎంగిలాకులతో ఆఫీస్ ప్రాంగణమంతా చిల్లచట్లతో నిండిపోయింది. షణ్ముఖ వెలుగు కథనంతో వ్యవసాయశాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. స్పందించిన అధికారులు హుటాహుటిన కార్యాలయ పరిసర ప్రాంతాలు గత రెండు రోజులుగా శుభ్రం చేసి కార్యాలయ ప్రాంగణమంతా బ్లీచింగ్ చల్లించారు. దీంతో వ్యవసాయ కార్యాలయానికి వచ్చే రైతులు షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

5

# భవాని ద్వీపంలో పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను ప్రారంభించిన ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, మార్చి 26)
ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని భవాని ఐలాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్ పునర్నిర్మాణ, అభివృద్ధి ప్రణాళికలను సమీక్షించి, నూతన పర్యాటక సదుపాయాల కల్పనకు అవసరమైన పనులను ప్రారంభించారు. ఇటీవల సంభవించిన వరదలు కృష్ణా నదిపై పచ్చని తివాచీ పరిచినట్లు ఉండే భవాని దీపాన్ని ముంచెత్తి, అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. పేరుకుపోయిన ఇసుక మేటలు, విరిగిన చెట్లు, నాశనం అయిన గేమ్ జోన్లు, ప్రకృతి సౌందర్యాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన పనులకు ఈరోజు డాక్టర్ నూకసాని బాలాజీ శంకుస్థాపన చేశారు.భవాని ఐలాండ్‌లో పర్యాటకులకు అధునాతన సదుపాయాలు, ఆకర్షణీయ గేమ్ జోన్లు, సురక్షిత వాతావరణం అందించేందుకు పునరుద్ధరణ, అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. సందర్శన అనంతరం, స్థానిక అధికారులు, పర్యాటక సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ద్వీపానికి పర్యాటక సందర్శన పెంపొందించే చర్యలపై చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత భవాని ఐలాండ్, విజయవాడ పర్యాటక మ్యాప్‌లో ప్రముఖ ఆకర్షణగా మారి, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయనున్నారు. చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయికి చేర్చే లక్ష్యంతో ఏపీటీడీసీ కట్టుబడి పని చేస్తోంది. భవాని ఐలాండ్ అభివృద్ధి, దీనిలో ముఖ్యమైన మైలురాయి. ఆధునిక సదుపాయాలు, స్థానిక సంస్కృతి, ప్రకృతి సంపదను సమ్మిళితం చేసి, పర్యాటకులకు విశిష్టమైన అనుభూతిని అందించేందుకు కృషి చేస్తున్నాం" అని చైర్మన్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో సైకిల్ ట్రాక్‌లు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక స్టేజీ, ఫుడ్ జోన్, డిజిటల్ లైటింగ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ (తరువాయి 5లో...)





# భగ్గుమంటున్న ఒంగోలు
















# ఒంగోలు నగర సమస్యలు పరిష్కరించాలి

**ప్రజా సమస్యల పరిష్కారానికి తగినన్ని నిధులు కేటాయించాలి**
**పేదలందరికీ 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి**
**సత్వరం టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు కేటాయించాలి**
**నగరంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరచాలి**
**సిపిఎం చేపట్టిన ధర్నాలో పలువురు వక్తలు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

దశాబ్దాలుగా ఒంగోలు నగరంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, అందుకు తగినన్ని నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పేదలందరికీ రెండేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, టిడ్కో ఇళ్లను పూర్తిగావించి లబ్ధిదారులకందించాలని, నగరంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 7 నుంచి 17 వరకు పది రోజులు పాటు సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి నగరంలోని పలు డివిజన్ల నుంచి తరలివచ్చిన ప్రజలు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు కోకొల్లలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి పాలకవర్గాలు చేపట్టిన చర్యలు నామమాత్రమేనన్నారు.. ఈ నెల 7 నుంచి 17 వరకు తమ పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించామన్నారు. తమ పార్టీ అనేక ఉద్యమాల నేపథ్యంలో ఏర్పడిన 70 శివారు కాలనీలలో పక్కా గృహాలు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, వంటి మౌలిక సమస్యలు అనేకం ఉన్నాయని ఏకరవు పెట్టారు. దశాబ్దాలుగా నగరంలో నివసిస్తున్న పేదలకు గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు సెంటు చొప్పున 20,840 మంది లబ్ధిదారులకు పట్టాల పేరుతో పత్రాలు పంపిణీ చేసి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. తాము అధికారం చేపడితే రెండేసి సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన కూటమి ఆచరణలో చర్యలు చేపట్టలేదన్నారు. సూపర్ సిక్స్ వంటి పథకాల హామీతో అధికారం చేపట్టిన కూటమి అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తుందని దుయ్యబట్టారు. అనేక ఉద్యమాల నేపథ్యంలో కరువు జిల్లాగా ప్రకటించిన ప్రకాశం జిల్లాకు ఆ మేరకు నిధులు కేటాయించకపోవడం, విచారకరమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టే అధికార పార్టీ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి, అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం ఆక్షేపనీయమన్నారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ చింతల, కొప్పోలులో ఏడేళ్ల క్రితం జి ప్లస్ 3 విధానంలో నిర్మాణం చేపట్టిన 4128 టిడ్కో గృహాల్లో సుమారు 1200 పూర్తయ్యాయని, ఈ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలని, మిగిలిన ఇళ్లు సత్వరం పూర్తిచేసి అందివ్వాలని డిమాండ్ చేశారు. నగర పరిధిలో వివిధ కాలనీలలో ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. పోతురాజు కాలువ పరివాహక ప్రాంతంలోని కాలనీలలో మురుగు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సత్వరం కాలవను అభివృద్ధిపరచాలని డిమాండ్ చేశారు.నగరంలో ప్రధాన కాలువలతోపాటు, మిగిలిన డ్రైన్లన్నిటిని అభివృద్ధి పరచాలని సూచించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరించే వాహనాలను వినియోగంలోకి తేవాలని సూచించారు. రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో తాగునీటి సౌకర్యం,వసతులు మెరుగుపరచడం, వైద్య సేవలు విస్తృతపరచడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.శివారు కాలనీలలో వారానికి ఒకసారి ట్యాంకర్ల ద్వారా ఇంటికి రెండేసి డ్రమ్ముల చొప్పునసరఫరా చేసే తాగు నీటిలో మూడు రోజులకే పురుగులు చేరి రోగాల బారిన పడుతున్నట్లు, ఈ సమస్య పరిష్కారానికి వేసవికాలంలో మూడు రోజులకు ఓసారి ట్యాంకర్ ద్వారా తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. నగరంలో 50 శాతం మందికి తాగునీరు సరఫరా చేసే ఫిల్టర్ బెడ్ శిథిలావస్థలో ఉందని, దాని స్థానంలో నూతన ఫిట్టర్ బెడ్ నిర్మించాలని. తాగునీటి క్లోరినేషన్ ప్రక్రియ సరిగా లేనందున దుర్వాసన వస్తున్నాయని సరైన పద్ధతుల్లో క్లోరినేషన్ చేయాలని డిమాండ్ చేశారు., నగరంలో పగటి పూటే తాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు. కొప్పోలు మంచినీటి చెరువును అభివృద్ధి పరచాలని, ఊర చెరువును సమ్మర్ స్టోరేజ్ గా మార్చాలని కోరారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్ మాట్లాడుతూడీకే పట్టాలు పొంది ఇళ్ళు నిర్మించుకున్న వారికి ఇంటి పన్ను వేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కె రమాదేవి మాట్లాడుతూ నగరంతోపాటు, శివారు కాలనీలలో మందుబాబులు వీరంగం చేస్తున్నారని వారి నుంచి మహిళలకు రక్షణ కావాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్టీ ప్రతినిధులు జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు వినతి పత్రం అందించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు ఇతర సమస్యలపై కలెక్టర్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి కల్పన, నగర కమిటీ సభ్యులు ఎస్డి హుస్సేన్, జి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు, నగర నాయకులు టి మహేష్, నగరంలోని పలు డివిజన్లకు చెందిన స్థానికులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

**వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్**






(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 26)

పొదిలి మండలంలోని ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం నందు ఏపి మార్క్ ఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరతో కందులు, శనగలు కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, గ్రామ సర్పంచ్, సొసైటీ ప్రెసిడెంట్ , రైతు నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ రైతు సోదరులు ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ కందులను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని రావాలని ప్రభుత్వం కలిపిస్తున్న ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కందులు రూ.7,550, శనగలు రూ.5,650ల చొప్పున కొనుగోలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైన్ లద్దీన్, సొసైటీ మేనేజర్ సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ యేసోబు, సొసైటీ ప్రెసిడెంట్ ఉలవ గోపి, సీఈవో అంబటి ఓబులురెడ్డి, వీఏఏ మహేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**పరీక్షలకు ఆటంకం కలిగిస్తే ఖబర్దార్**

**ఎస్ఐ బి నరసింహారావు**





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 26)

కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎస్ఐ నరసింహారావు సిబ్బందితో కలిసి కంభంలో జరిగే పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరైనా పరీక్షలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు జరుపుకోవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 26)



మండలంలోని గుబ్బారు గ్రామం దగ్గర జాతీయ రహదారిపై ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొనగా ఆటోల ప్రయాణిస్తున్న మహిళ మృతి చెందగా ఆటో నడుపుతున్న ఆమె భర్తకి గాయాలయ్యాయి. వీరిది నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం కాగా వీరు సుమారు ఏడు సంవత్సరాల క్రితం యర్రగొండపాలెం వచ్చి నివాసం ఉంటూ ఆటోలో కూరగాయలు వేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకొని జీవిస్తుంటారని తెలిసింది. మృతురాలి పేరు మానపాటి లక్ష్మీదేవి, 51 సంవత్సరాలు, గాయపడిన ఆమె భర్త పేరు వెంకటేశ్వర్లు అని తెలిసింది. వీరి కుమారుడు మానుపాటి సంపత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దరవీడు ఎస్ఐ పి అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిర్చి యార్డులో రైతుల ఆందోళన

**కూటమి ప్రభుత్వానికి పట్టదా..?**

**రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 26)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు మిర్చి యార్డ్‌లో రైతులు పడుతున్న ఆందోళన ఈ కూటమి ప్రభుత్వానికి పట్టదా ? అని రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రధానమైన వాణిజ్య పంటల్లో ఒకటైన మిర్చికి కనీస మద్దతు ధర రూ.15 వేలు లేనిది గిట్టుబాటు కాదు. ఎందుకంటే మిర్చికి తెగుళ్ల ఎక్కువైనందున నెలలో కనీసం ఆరుసార్లు స్ప్రే చేయాల్సి వస్తుందన్నారు. దాదాపు ఒక ఎకరానికి పురుగు మందుల ఖర్చు 1,50,000 వస్తుంది. అయితే మిర్చికి తెగులు ఎక్కువైనందున ఎకరాకు 25 క్వింటాళ్లు రావలసిన దిగుబడి కనీసం 10 క్వింటాళ్లు కూడా రావడం లేదన్నారు. ఇంతకు ముందు కూలీలు రోజుకి 300 రూపాయలకి వచ్చేవారు. ఇప్పుడు నిత్యవసర సరుకులు పెరగడంతో కనీసం 500 రూపాయలు లేనిది ఎవరు మిర్చి కోతకు రావట్లేదన్నారు. ఒక క్వింటా మిర్చి కోతకు ఐదు వేల రూపాయలు ఖర్చు వస్తుందన్నారు. ఈ రకంగా దిగుబడి తగ్గి, కూలీలు రేట్లు పెరిగినందున రైతుకి ఎకరాకి కనీసం లక్ష నుంచి రెండు లక్షలు వరకు నష్టం వస్తుంది. అందువలన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులకు నెట్టబడుతున్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి ఇవేమీ పట్టడం లేదన్నారు. వారి ఆలోచన అంతా ప్రతి గ్రామంలో నాలుగైదు బెల్టు షాపులు ఏర్పాటు చేయించి, తమ కార్యకర్తల జేబులు నింపడం మీద ఉన్న శ్రద్ధ మిర్చి రైతుల మీద లేకుండా పోయింది. మేము వైసీపీ తరఫున మిర్చి కింటాకి రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.15,000లకి ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేస్తున్నామని బుధవారం వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వెలుగు కథనంతో వ్యవసాయశాఖలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ దినస్




వెలుగు

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులకు వర్తించదా..?**

పాడుపడ్డ గృహంలా వ్యవసాయశాఖ కార్యాలయం
ఏఓ కు మాత్రమే కుర్చీ
ఇదీ కొండపి వ్యవసాయశాఖ కార్యాలయం దుస్థితి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 19)

వ్యవసాయం అనేది మనకు నిత్యం అన్నం పెట్టే రైతులకు అవసరమైనది. కాని అటువంటి శాఖలో మండల వ్యవసాయాధికారిగా పని చేస్తున్న ఏఓ తీరు చూస్తే విస్తుగొలపేలా ఉండడం కొండపిలో చూస్తాం. అసలు ఆ కార్యాలయం చూస్తే ఓ పాడుపడ్డ గృహం లా కనిపిస్తుందే తప్ప నిత్యం వచ్చే వందలాది మంది రైతులకు ఉపయోగపడే కార్యాలయంలా కనిపించదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అధికారం చేపట్టి 9 నెలలు కావస్తున్నా కొండపి వ్యవసాయశాఖ కార్యాలయాన్ని శుభ్రం చేసిన దాఖలాలు లేవు.... ఒక్క సారి ఆ కార్యాలయాన్ని ఫొటోలను చూస్తే ఉన్నతాధికారులకు స్పష్టమవుతుంది. కొండపి ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న ఈ వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోకి రావాలంటే అపరిశుభ్ర వాతావరణం. విష పురుగులతో ఆఫీస్ ప్రాంగణమంతా పిచ్చి మొక్కలు, చిల్లచెట్లతో ఎంగిలి ఆకులు, డిస్పోజబుల్ గ్లాసులతో నిండిపోయింది. మండలంలోని 19 పంచాయతీల రైతులు నిత్యం ఏదో ఒక అవసరం మీద వ్యవసాయ కార్యాలయానికి వస్తూ ఉంటారు. వ్యవసాయ కార్యాలయంలోకి కాలు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఇక నైనా అధికారులు స్పందించి వ్యవసాయ అధికారి చుట్టూ ఉన్న చెట్లు తొలగించవలసిందిగా రైతులు కోరుతున్నారు. మరో వింతేమిటంటే ఈ కార్యాలయంలో ఏఓ కూర్చునేందుకు మాత్రమే ఒకే ఒక్క కుర్చీ ఉంటుందని పలువురు రైతులు ఆరోపిస్తు న్నారు. రైతే రాజు....రైతు లేనిదే భూమి మీద

ప్రకాశం జిల్లా అభివృద్ధిపై

www.shanmukhavelugu.com
20 Mar 2025 - Page 3






## రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలయ్యేలా పనిచేయాలి



ఇచ్చింది దానిని కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో ని 38 మండలాలలో 38 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వే పై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశిం చారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపిని తూచా తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషనదారుడుతో మర్యాదపూర్వకంగా మాట్లాడి మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మీ పిటిషన్ తిరస్కరించుచున్నామని కారణాలు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ అధికారి గౌస్ బాషా, జిల్లాలోని ఎమ్మార్వోలు, మండల సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవాని ద్వీపంలో పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను ప్రారంభించిన ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



దృష్ట్యా సౌరశక్తి వినియోగం, వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను అమలు చేయనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే భవాని ద్వీపం విజయవాడను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలకపాత్ర కానుంది. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చైర్మన్ తెలిపారు.

# పొదిలి నగర పంచాయితీలో నీటి కొరతను తీర్చాలి

## సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం రమేష్









(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 26)

పొదిలి నగర పంచాయితీలో తక్షణం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి నీటి కొరతను తీర్చాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పొదిలిలో నీరు, డ్రైనేజీ, పొదిలి పెద్దచెరువును తాగునీటి రిజర్వాయర్‌గా మార్చాలని సిపియం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీలో తాగు, వాడుకనీరు లేక పేదలు నరక యాతన అనుభవిస్తున్నారన్నారు. 40ఏళ్ల క్రితం నిర్మించిన యన్. ఎ. పి., బుగ్గచలం వాటర్ పథకాలు పెరిగిన పట్టణ ప్రజల నీటి అవసరాలకు ఏ మాత్రం సరిపోవటం లేదన్నారు. పైపులు తప్పుపట్టి ఎక్కడికక్కడ పగిలిపోతున్నాయన్నారు.ప్రజల దాహర్తిని శాశ్వతంగా తీర్చటానికి పొదిలి పెద్దచెరువును రిజర్వాయర్ గా మార్చి సాగర్ జలాలతో నింపాలని ప్రజల చిరకాల డిమాండ్ మేరకు నాటి వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించి నిలిపివేసిందన్నారు. పొదిలి పెద్దచెరువును సాగర్ జలాలతో నింపటమే తమ ప్రధమకర్తవ్యమన్న కూటమినేతలు 9 నెలలైన ఆగిపోయిన పనులు ప్రారంభించలేదన్నారు. అధికార, ప్రతిపక్షపార్టీలు పొదిలిలో నీటి సమస్యను ఎన్నికల కోసం వాడుకొంటున్నారు తప్ప పరిష్కరించాలన్న శిత్తశుద్ధి లేకపోవటమే పొదిలి ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ స్థితిలో యేటికేటికి పొదిలిలో నీటిసమస్య తీవ్రరూపం దాల్చుతుందన్నారు.తక్షణం ప్రజలకు నీటికొరతను తీరుస్తున్న ఉచిత నీటి ట్యాంకర్లను నిలిపి వేయడంతో డ్రమ్మునీరు 30 రూపాయలు పెట్టి కొనుక్కొవాల్సి వస్తుంది. ఐదుగురు సభ్యులుగల కుటుంబం రోజుకి తాగు, వాడుకనీటి కోసం 100 రూపాయలకు పైగా ఖర్చుచేస్తున్నారు. పశుపోషణ ఉన్న కుటుంబాలు 200లకు పైగా ఖర్చుపెడుతున్నారు. దీనితో రోజువారి కూలిపై ఆదారపడిజీవించే కుటుంబాలు రాత్రులు నిద్రమానుకొని దూరంగా ఉన్న ఆర్టీసీ డిపో, కాలేజీరోడ్ సెంటర్, యన్. ఎ. పి. పంప్ హౌస్, దర్శిరోడ్డులోని కుళాయిల వద్దకు వెళ్ళి రిక్షాలలో, మోటార్ బైక్ లపై నీరుతెచ్చుకుంటున్నారు. ఇంతటి విపత్కర పరిస్థితులున్న పాలకులకు చీమకుట్టినట్లుగా కూడ లేదు.పొదిలి నగరపంచాయితీలో నీటి ఎద్దడి ఉన్న నేతపాలెం, బ్రహ్మయ్యతోట, బి. సి. కాలనీ, ప్రకాష్ నగర్, టైలర్స్ కాలనీ, ఇస్లాంపేట, కాటూరివారిపాలెం యస్. టి. కాలనీలతో పాటు నీళ్ళలేని ఇతర ప్రాంతాలకు తక్షణం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరాచేయాలన్నారు. దర్శి నుంచి వచ్చే యన్. ఎ. పి. త్రాగునీరు సరఫరాపై పెట్రోలింగ్ పెంచి పైపులు పగిలిపోవటం,లీకులు లేకుండా చూడాలన్నారు. పొదిలిలో రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేయాలన్నారు. తాగునీరు వదిలినప్పుడు మోటార్లు వేయకుండా ప్రజలందరికి అందేలా ఆ ప్రాంతంలో విధ్యుత్ సరఫరా నిలిపివేయాలన్నారు. అప్పటికి తాగునీరు అందని ప్రాంతాలలో ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేయాలన్నారు. పట్టణంలోని పలుకాలనీలలో సరైన డ్రైనేజీ సౌకర్యంలేక ఎక్కడికక్కడే మురుగునీరు నిల్వ ఉండి ధుర్గంధంతో దోమల నిలయంగా మారి విషజ్వరాలు అంటువ్యాధులు ప్రడలుతున్నాయన్నారు.స్వచ్ఛంధ్ర జపం చేస్తున్న ప్రభుత్వనేతలు పొదిలి నేతపాలెంలో డ్రైనేజీలేక మురుగునీరు రోడ్డుమీదకిచేరి నడవటానికి దారిలేని దుస్థితి చూడాలన్నారు.ఇదేనా స్వచ్ఛాంధ్ర అని ప్రశ్నించారు. ఇళ్ళ మధ్య మురుగునీటీ నిల్వ కోసం తీసిన గుంతతో సమస్య తీరకపోగా మరింత జఠిలంచేసింది. తక్షణం నేతపాలెంలోని డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి. పొదిలి పట్టణంలో సరైన డ్రైనేజీలేక మురగునీరు మెయిన్ రోడ్లలో సైతం రోడ్లమీదకి వస్తుంది. ఉన్న డ్రైనేజీని ఆక్రమణల తొలగింపు సాకుతో ప్రొక్లెయిన్ తో పగలగొట్టి తిరిగి పునఃనిర్మించకుండా వదిలివేశారు.ఇది నేతలకు కాసులు కోసం తప్ప డ్రైనేజీ సమస్య పరిష్కరించటం కాదన్నది తేతేల్లమవుతుంది. పునః నిర్మించుకునే భారాన్ని ప్రజలపై మోపటం కూటమి ప్రభుత్వ అతితెలివికి నిదర్శనంగా ఉంది.పొదిలి పట్టణంలోని డ్రైనేజీ, నీటి సమస్య పరిష్కరించకుంటే భవిష్యత్ లో ప్రజలు రోడ్ల మీదకి రావాల్సి వస్తుందన్నారు. పలితంగా దారితీసే పరిణామాలకు ప్రభుత్వం అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. అనంతరం పొదిలి నగర పంచాయితీ కమీషనర్ పి. శ్రీనివాసులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కమీషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నేతపాలెంలో డ్రైనేజీ సమస్యను తక్షణం పరిష్కరిస్తామని,నీటి సణస్య పరిష్కారానికి ట్యాంకర్ల సంఖ్య పెంచటానికి అనుమతి తీసుకొని పరిష్కరిస్తామన్నారు. యన్.ఎ. పి.నీరు వదిలే సందర్భంలో విధ్యుత్ సరఫరా నిలటం సంభంధిత అధికారులతో మాట్లాడతామన్నారు. ఈ ధర్నాలో సిపియం పొదిలి ప్రాంతీయకమిటి కన్వీనర్ పి. బాలనర్సయ్య, నాయకులు జి. నరసింహారావు, ఆర్. తిరపతయ్య, ఎ. శ్రీనివాసులు, యం. సుబ్బారావు, ఎ. బాదుల్లా, నేతపాలెం, బ్రహ్మయ్యతోట, కాటూరివారిపాలెం, ప్రకాష్ నగర్ ప్రజలు వి.అనిత,వడ్డే ఆనంద్, వడ్డే నరేంద్ర,రమణ,పి. ధినేష్, రమ, అంజమ్మ, మల్లేశ్వరి, చంద్ర, సాంబ, రాజు, బార్గవ్ లు పాల్గొన్నారు.

# చక్కెర కర్మాగారాల ఆధునీకరణ, విస్తరణ పై ప్రణాళికలు ఉన్నాయా?

## లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

చక్కెర కర్మాగారాల ఆధునీకరణ, విస్తరణ గురించి బుధవారం పార్లమెంటులో వైసీపీ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పలు ప్రశ్నలను సందించారు. తిరుపతి పార్లమెంటు పరిదిలోని చక్కెర కర్మాగారాల ఆధునీకరణ, విస్తరణ, చెరకు సాగు అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం రూపొందించిన విధానాలు, పథకాల వివరాలు తెలపాలని కోరారు. చెరకు పంట మెరుగైన ఉత్పత్తి, నిర్వహణ సులభతరం చేయడానికి జాతీయ చక్కెర సంస్థ మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో పరిశోధనలను నిర్వహించడానికి ప్రత్యేక పరిశోధనా సంస్థను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద ప్రణాళికలు ఉన్నాయా అని ఎంపీ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా సమాధానం ఇచ్చారు. చక్కెర కర్మాగారాల ఆధునీకరణ, విస్తరణ గూర్చి వివరిస్తూ దేశవ్యాప్తంగా చక్కెర పరిశ్రమ అభివృద్ధికి షుగర్ డెవలప్మెంట్ ఫండ్ యాక్ట్ 1982 ద్వారా మద్దతు ఇచ్చినా, ఈ లోన్ స్కీమ్‌ను 2021లో నిలిపేశారని తెలిపారు. దేశంలో ఎథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు 2018-2022 మధ్య కేంద్ర ప్రభుత్వం పలు వడ్డీ రాయితీ పథకాలను ప్రవేశపెట్టిందని తెలియజేశారు. చక్కెర మిల్లులకు కొత్త డిస్టిలరీల ఏర్పాటు, ఉన్న డిస్టిలరీల విస్తరణ, దేశవ్యాప్తంగా ఉన్న మొలాసిస్ ఆధారిత డిస్టిలరీలను డ్యూయల్ ఫీడ్ డిస్టిలరీలుగా మార్చడం కోసం 06.03.2025న కొత్త పథకం ప్రకటించబడిందని తెలిపారు. ఈ పథకం ద్వారా కోఆపరేటివ్ షుగర్ మిల్స్ తమ షుగర్‌కేన్ ఆధారిత ఎథనాల్ ప్లాంట్లను మల్టీ-ఫీడ్ ప్లాంట్లుగా మార్పిడి చేసుకోవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చెరకు పంటపై పరిశోధన కోసం ప్రత్యేక శాస్త్ర పరిశోధన సంస్థల ఏర్పాటు గురించి వివరిస్తూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మూడు చక్కెర పరిశోధనా కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృష్ణా జిల్లా, వుయ్యూరులో చక్కెర పరిశోధనా కేంద్రం, తిరుపతి జిల్లా పెరుమాళ్లపల్లిలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం నూతన చెరకు విత్తన రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందించేందుకు పని చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 2003వీ46, 93వీ97, సీవోటీ8201, సీడీఏ 14321, 2006ఏ223 వంటి ముఖ్యమైన చెరకు విత్తన రకాలను విడుదల చేశారని తెలిపారు.

# సంగీత కళాశాలలో అన్నమయ్య ఆరాధన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

నగరంలోని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో ఈ నెల 26న బుధవారం తొలి తెలుగు వాగ్గేయకారుడైన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 522వ ఆరాధన మహోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. తొలుత పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి అన్నమయ్య పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి తాళ్లపాక అన్నమాచార్యుల వారి జీవిత విశేషాలను వివరిస్తూ, వారు సంగీతానికి చేసిన సేవ గురించి కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులందరూ కలిసి అన్నమయ్య రచించిన 'సప్తగిరి సంకీర్తనలను' గానం చేసి శ్రోతలను ఎంతగానో అలరించారు. ఆ తర్వాత పాఠశాల నృత్య విద్యార్థులు కొండలలో నెలకొన్న... జగడపు జనవుల జాజర...వంటి అన్నమయ్య సంకీర్తనలకు చేసిన నృత్యం కన్నుల పండుగగా సాగింది. అనంతరం పాఠశాల గాత్ర, వయోలిన్ విద్యార్థులందరూ కలిసి అన్నమయ్య సంకీర్తనలను గానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, తిరుపతమ్మ పినాకపాణి లోకేష్ బాబు శ్రీవత్సల, వైష్ణవి దేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గస్తీ విధులలో నూతన సాంకేతిక పరిజ్ఞానం

## ఎమ్ఎస్‌సిడి పరికరం ద్వారా అనుమానితుల వేలి ముద్రల సేకరణ

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 26)

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు సమర్థవంతంగా రాత్రి పూట గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా బస్టాండ్ లు, రైల్వే స్టేషన్‌లు, ఏటీఎంలు, బ్యాంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా గస్తీ నిర్వహిస్తున్నారు. గస్తీ నిర్వహించే సిబ్బంది విధులలో అధునాతన సాంకేతిక పరికరాలను వినియోగిస్తున్నారు. ఎవరైనా అనుమానితులు తారస పడితే వారిని విచారించి వారి వేలిముద్రలను మొబైల్ సెక్యూరిటీ చెక్డ్ డివైస్ (ఎమ్.ఎస్.సి.డి) పరికరం ద్వారా సేకరిస్తున్నారు. దీనిలో గతంలో నేరం చేసిన వారి వివరాలు నిక్షిప్తం చెయ్యబడి ఉంటాయి. అనుమానితుడు వేలి ముద్రలను స్కాన్ చేసి వారిపై ఎక్కడైనా కేసు నమోదు అయినట్లయితే ఆ వివరాలను తెలుసుకొని స్టేషన్ ఏస్.హెచ్.ఓ లకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపేందుకు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో జిల్లా పోలీసులు రాత్రిపూట గస్తీ విధులు పటిష్టంగా నిర్వహిస్తున్నారన్నారు. ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ రాత్రి వేళల్లో లాడ్జిలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లలో కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తున్నారన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మొబైల్ సెక్యూరిటీ చెక్డ్ డివైస్ (ఎమ్.ఎస్.సి.డి) పరికరం ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించి వారి గత నేర చరిత్ర తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో రాత్రిళ్లు అనుమానాస్పదంగా తిరుగుతున్న 7953 మంది వ్యక్తుల వేలిముద్రలను ఈ పరికరం ద్వారా స్కాన్ చేయడం జరిగిందన్నారు. వారిలో 17 మంది గతంలో వివిధ రకాల కేసులలో ముద్దాయిలుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధరాత్రుళ్లు బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకోవాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించవలసి ఉంటుందన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించినప్పుడు వారికి సహకరించాలన్నారు. నేరాలను నియంత్రించడానికి పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.



# వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణితో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

నెల్లూరు రాంజీ నగర్‌లో వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

## జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డి రాధా మాధవి




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 26)

బాపట్ల పట్టణం బాలసదనంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డి.రాధా మాధవి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరైనా చట్ట వ్యతిరేకంగా బాల్యవాహాలు నిర్వహించిన ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు నీలిమ మాట్లాడుతూ బాల్యవివాహ రహిత భారతదేశాన్ని రూపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, 18 సంవత్సరాలు వయస్సు నిండని బాలికలకు వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని,దీనిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పురుషోత్తం, బాలల సంరక్షణ అధికారి కృష్ణ,సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్,ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు మద్దిబోయిన అమృత్, డిసిపిఓ సిబ్బంది హాజరయ్యారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.

# 31 లోపు రేషన్ కార్డుదారుల ఈ కేవైసీ పూర్తి చేయాలి

## లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు

## పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలు

## తడ తహసిల్దార్ ఎన్ శరత్ బాబు వెల్లడి



(షణ్ముఖ వెలుగు, తడ, మార్చి 26)

రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఈ కేవైసీ ప్రక్రియను ఈ నెల 31 తేదీలోపు పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాల కలెక్టర్లు పౌరసరఫరాల అధికారులకు సర్క్యులర్ జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఈ కేవైసీ ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేయాల్సి ఉంది. రేషన్ డీలర్లు తహసిల్దార్ డి ఎస్ ఓలు కలెక్టర్లు సివిల్ సప్లయర్స్ లాగిన్‌లో ఈ కేవైసీ యూనిట్లో అందుబాటులో ఉన్నాయి. గ్రామ వార్డు సచివాలయ మొబైల్ యాప్ రేషన్ షాపులోని ఈ ఫోన్ పరికరాల ద్వారా ఈ కేవైసీనే అప్డేట్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. ఐదేళ్లలోపు పిల్లల మినహా మిగిలిన లబ్ధిదారులందరినీ ఈకేవైసీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి లేకపోతే రేషన్ కార్డుదారులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్చరికలు జారీ చేశారు. మన ప్రజలు అందరూ సహకరించికొని ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తడ తహసిల్దార్ ఎన్ శరత్ కుమార్ తెలియజేశారు.

## రామాయపట్నం పంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ గ్రామసభ






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)
మండల పరిధిలోని రామాయపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు గ్రామ సర్పంచ్ అవనిగడ్డ వెంకటేశ్వర్లు అధ్యక్షతనలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై జరిగిన సోషల్ ఆడిట్ పై గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభకు ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది.

## పింఛన్ కోసం సదరం అప్లికేషన్‌కు వెళ్లి వృద్ధురాలు మృతి



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 26)
కంభం అర్బన్ కాలనీకి చెందిన ఖాదర్ బి (56) వికలాంగులారు ప్రస్తుతం తనకి పింఛన్ తక్కువ వస్తున్నందున తను పుట్టుకతో వికలాంగులారు అయినందున సదరం అప్లికేషన్ కోసం గిద్దలూరు ప్రభుత్వాసుపత్రి కి వెళ్లి పూర్తి వికలాంగులారని డాక్టర్ ద్వారా సర్టిఫికెట్ కోసం తెచ్చుకోవడానికి వెళ్లిన సందర్భంలో అక్కడ ఆసుపత్రిలో ఫిడ్స్ రావడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. బంధువులు వృద్ధురాలి మృతదేహాన్ని కంభంలోని అర్బన్ కాలనీలోని తన నివాసానికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వం స్పందించి మృతురాలికి సహాయం అందించాలని వేడుకుంటున్నారు.

## రక్తదానం, అవయవదానాల్లో చిరంజీవి యువత




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)
వినోదం నుంచి విశిష్ట సేవలందించేంతవరకు ప్రజల సంక్షేమంకు, రాష్ట్ర అభివృద్ధికి ఎప్పుడూ యువకులేనని మా చిరంజీవి యువత నాయకులు అన్నారు. మెగా ఫ్యామిలీ ఆశయ సాధనకై నడుస్తూ రక్తదానం, అవయవదానాల్లో అయితే నేమి దేశ రికార్డులు తిరగరాసిన ఘనత చిరంజీవి యువతదన్నారు. ప్రేమే లక్ష్యం సేవే మార్గం అని దశాబ్దాల కిందట మొదలైన ప్రయాణం ఈ రోజున రాజకీయాల్లో జవాబుదారీదాన్ని ప్రశ్నించి 100 శాతం స్ట్రైకింగ్ రేటుతో ప్రభుత్వంలో భాగస్వామ్యులయ్యే వరకు మీ యువత ప్రయాణం ఆదర్శమన్నారు.

## ఎలక్షన్ జరిగే సమయంలో అవాంఛనీయ సంఘటన జరగకూడదు

ఎస్ఐ చౌడయ్య




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 26)
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీపీ ఎలక్షన్ ప్రకటించినందున ఎలక్షన్ జరిగే సమయంలో కార్యాలయం చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకూడదని, అలా జరిపినచో అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఎస్ఐ చౌడయ్య తెలిపారు. ఎన్నికల ప్రక్రియ తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏవైనా విచారణల కోసం కమిషన్ ప్రత్యేక హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేసిందన్నారు ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి భద్రతా చర్యలు మెరుగుపరచబడతాయన్నారు. సోషల్ మీడియా నందు పొలిటికల్ పార్టీ పోస్టులు పెట్టడం గాని, ప్రోత్సహించడం వంటివి చేయడం గాని చేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా

**కార్యకర్తే అధినేత.. ఇదీ తెలుగుదేశం పార్టీ నినాదం**
**ఆ మాటను ఆచరణలో పెట్టేందుకు సత్వర కృషి**
**కార్యకర్తల సమస్యల పరిష్కారానికి సమావేశం**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 26)
తెలుగుదేశం పార్టీ విజయం కోసం కష్టపడి కార్యకర్తకు న్యాయం చేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోందని ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని అన్నారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలుస్తామని సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు. పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో కేటాయింపులో కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీని మరింత బలోపేతం



చేయడానికి బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వార్డుల్లో ఏవైనా అభివృద్ధికి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పుడు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జిలు చిలకపాటి మధు వడ్డెళ్ళ రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్,



కూనం నరేంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, సవిడిబోయిన వెంకటకృష్ణ, తల్లపనేని రవీంద్ర, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇన్చార్జులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓట్లు మనవి.. సీట్లు అగ్రకులాలకా..!

**ఎంతవరకు న్యాయం ఆలోచించండి**
**బహుజనుల ఆత్మగౌరవం రామచంద్ర యాదవ్‌తోనే సాధ్యం**
**బహుజనలారా రాజకీయ యుద్ధానికి సిద్ధం కండి**
**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్**
**మిరియం శ్రీనివాసులు పిలుపు**




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)
బహుజన కులాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన వ్యక్తులు అగ్రకుల పార్టీల దగ్గర మోకరిల్లి కోట్ల రూపాయలు పార్టీలకు డబ్బులు ఇస్తూ ఎమ్మెల్యే, ఎంపీలుగా టికెట్లు తీసుకొని బహుజన వాదాన్ని అగ్రకుల పార్టీల దగ్గర తాకట్టు పెడుతున్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన బహుజన నాయకులు ఇకనైనా కళ్ళు తెరిచి స్వతంత్రంగా రాజ్యాధికారంలోకి రావడానికి ప్రయత్నం చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బహుజన నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో రెండు కులాలు బహుజనులను దగా చేస్తూ 76 సంవత్సరాలు పరిపాలించారు దీనిని గమనించిన రామచంద్ర యాదవ్ ధైర్యంగా భారత చైతన్య యువజన పార్టీని స్థాపించి అగ్రకుల పార్టీలకు సవాల్ విసిరారు. అందువలన రాష్ట్రంలోని బహుజనులందరూ అగ్రకుల పార్టీలో ఉన్నటువంటి రాజకీయ నాయకులందరూ కూడా ఒక తాటిపై వచ్చి రామచంద్ర యాదవ్‌ని ముందు పెట్టుకుని రాజకీయం చేద్దాం రాజ్యాధికారం సాధిద్దాం, నూటికి 85% గా ఉన్న బహుజనులు ఎందుకు అగ్రకుల పార్టీలకు ఓట్లు వేయాలి. వారి అజెండాను మనం ఎందుకు మోయాలని, బహుజనుల ఆత్మగౌరవం కోసం మనం ఎందుకు రాజకీయం చేయలేకపోతున్నాం. దీనంతటికీ కారణం ఆర్థికంగా అభివృద్ధి చెందిన బహుజన నాయకులు అగ్రకుల పార్టీలను వదిలి బయటికి రాకుండా ఆ రాజకీయ పార్టీల దగ్గర బానిస బ్రతుకు బతుకుతున్నారు. ఎంపీ అయినా ఎమ్మెల్యే అయినా రాజ్యసభ సభ్యుడైన స్వేచ్ఛగా బహుజనుల అభివృద్ధి కోసం ఏనాడైనా మాట్లాడే అవకాశం వారికి ఉన్నదా అని మిరియం శ్రీనివాసులు ప్రశ్నించారు. ఇకనైనా అగ్రకుల పార్టీలో ఉన్న బహుజన నాయకులు ఆలోచన చేయండి లేకుంటే బహుజన ద్రోహులుగా మిగిలిపోతారని శ్రీనివాసులు తెలిపారు. రానున్న ఎన్నికలలో బహుజనులు రాజ్యాధికారంలోకి వెళ్లే విధంగా కార్యాచరణ ఏర్పాటు చేసుకుని ఆత్మగౌరవంగా రాజకీయం చేద్దాం,రాజ్యాధికారం సాధిద్దాం రామచంద్ర యాదవ్‌ని ముఖ్యమంత్రి చేసుకుందాం అని మిరియం శ్రీనివాసులు తెలిపారు.

## ఆస్తిపన్ను పై ఉన్న వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)
మున్సిపల్ ఆస్తి పన్నుపై వడ్డీలో 50% రాయితీ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును ఈ అవకాశాన్ని మార్చి 31వ తేదీ లోగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన నాయకులు కిషోర్ గునుకుల సూచించారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పలువురు తమ సమస్యలను తెలిపారు. ఇందుకు సంబంధించిన అర్జీలను సీనియర్ నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల స్వీకరించారు.

## నెల్లూరు నగర మేయర్‌కు ఇదే చివరి మీటింగ్ కానుందా..?

**మేయర్ స్రవంతి పై అవిశ్వాస తీర్మానానికి టీడీపీ ప్రయత్నాలు**
**ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్పొరేషన్‌లలో**
**టీడీపీ అవిశ్వాస తీర్మానాలు**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)
వచ్చే అక్టోబర్ నాటికి కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లవుతున్న నేపథ్యంలో అవిశ్వాస తీర్మానానికి సన్నద్ధమతుంది అధికార పార్టీ. కార్పొరేషన్‌లో తెలుగుదేశం పార్టీకి పూర్తిస్థాయిలో బలం ఉంది. అదనంగా ఎమ్మెల్యేలు, ఎంపీల ఓట్లు కూడా ఉండటంతో అవిశ్వాసం ఖాయంగా కనిపిస్తుంది. అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నాలుగేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలోనే ముందుగానే జిల్లా పాలన అధికారి దృష్టికి తీసుకుని వెళ్లి కార్పొరేషన్ అధికారులకు అవిశ్వాస తీర్మానం టిడిపి నేతలు అందజేయనున్నారు. వచ్చే అక్టోబర్‌కు ముందుగానే అవిశ్వాస తీర్మానం కార్పొరేషన్‌లో ఇచ్చే అవకాశం ఉంది. నాలుగేళ్లు పూర్తి అవ్వగానే వెంటనే సర్వసభ్య సమావేశంతో మేయర్‌ను తొలగించి నూతన మేయర్‌గా నియమించేందుకు పగడ్బందీ వ్యవహారచన రచించినట్లు తెలుస్తోంది. రానున్న ఆరు నెలల్లో రాజకీయ అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో వేచి చూడాలి.

## ఉపాధి హామీ పథకం పై మేట్లకి శిక్షణ తరగతులు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 26)
మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని మేట్లకి శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులలో ఎంపీడీవో వసంత నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన పనుల పైన మరియు మస్టర్ నిర్వహణ పైన మేట్ల కు తగిన సూచనలు తెలియజేశారు. ఎవరు కూడా పనికిరాని వారికి మస్టర్లు వేయకుండా మస్టర్ నిర్వహించాలని మేట్ల కి తెలియజేశారు. అనంతరం ఉపాధి హామీ ఈ సి (ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ) అధికారి లక్ష్మా నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీల హాజరు మేట్లే పంపించవలసి ఉంటుందని ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని తెలియజేశారు స్మార్ట్ ఫోన్ నుంచి సర్వర్ కి హాజరు ఏ విధంగా పంపించాలో డెమో రూపంలో చూపించారు. టెక్నికల్ అసిస్టెంట్ శివ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మస్టర్ నిర్వహణ చాలా ప్రాముఖ్యమైనదని కొట్టివేతలు లేకుండా పనికి వచ్చిన వారికి మస్టర్లు వేస్తూ పనికి వచ్చిన వారితోనే సంతకాలు లేదా వేలిముద్రలు తీసుకోవాలని మస్టర్ నిర్వహణ లో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రియార్టీ వర్కులు ఎక్కువగా చేయాలని చేసే పనుల్లో ఎక్కువ శాతం రైతు వారి కుంటలు, కొండ వెంబడి కందకాలు, పొలం గట్లు వెంబడి కందకాలు, మొక్కల పెంపకం ఇటువంటి పనులకి ఎక్కువ ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందని ఈ ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ శాతం కుటుంబాలకు వంద రోజులు కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని అధికారులు తెలియజేశారు.





షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



# జమదగ్ని సమేత శ్రీ రేణుక అంకమ్మ ఆలయంలో శాంతి హోమాలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 26)

స్థానిక కొలువై ఉన్న జమదగ్ని సమేత శ్రీ రేణుక అంకమ్మ దేవాలయంలో గ్రహణ శాంతి, గ్రహ కూటమికి సంబంధించి శాంతి హోమలు ,పూజలు నిర్వహిస్తున్నారు. స్వస్తిశ్రీ చంద్రమాన క్రోధి నామ సంవత్సరం శశిర ఋతువు ఉత్తరాయణం బహుళ అమావాస్య శనివారం అనగా 29 తేదీ శనివారం రాహు గ్రస్త సూర్యగ్రహణం మధ్యాహ్నం 2:20 నుంచి సాయంత్రం 6:13 నిమిషాల వరకు ఉంటుందన్నారు. సూర్యగ్రహణం సర్ప నక్షత్రం అయినా ఆశ్లేష కర్కాటక లగ్నంలో మీనరాశిలో పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర రేవతి నక్షత్రాలలో సూర్యగ్రహణం, గ్రహ కూటమి ఏర్పడుతుంది. అలాగే ఫాల్గుణ అమావాస్య రాత్రి 9:46 వృశ్చిక లగ్నం అనురాధా నక్షత్రంలో కూడిన లగ్నంలో శని దేవుడు మీన రాశిలో గురు నక్షత్రమైన పూర్వాభాద్ర నాలుగోవ పాదంలో ప్రవేశించుచున్నాడు ఈ ప్రవేశంతో అమావాస్య రోజున షష్ఠగ్రహ కూటమి ఏర్పడుతుంది ఈ అమావాస్య రోజున పంచ గృహ కూటమితో సూర్యగ్రహణం అలాగే అమావాస్యతో కూడుకున్న షష్ఠగ్రహ కూటమి జలతత్వరాసులైనటువంటి కర్కాటక లగ్నం మీనరాశిలో సూర్యగ్రహణ పంచ కూటమి, వృశ్చిక లగ్న మీనరాశిలో షష్ట గ్రహ కూటమి ఏర్పడుతుంది ఈ సూర్యగ్రహణం పంచ షష్ఠ గ్రహ కూటములు జలతత్వరాసులలో ఏర్పడటం వలనా ప్రపంచ దేశ గోచార రీత్యా అనావృష్టి లేక అధికవృష్టి సంభవించి జల ప్రళయాలు సంభవించవచ్చును. ఈ ఏడాది సముద్రంలో అలజడులు ఆటుపోటులు ఎక్కువగా ఉండును. అలాగే 12 ద్వాదశి రాసుల వారికి ఈ ఉగాది నుండి వచ్చే ఉగాది వరకు గోచార రీత్యా మిశ్రమ ఫలితాలు ఏర్పడుచున్నది. అలాగే కొన్ని రాశుల వారికి గ్రహ కూటమితో పాటు శని గోచార రీత్యా అర్ధాష్టమ అష్టమా వ్యేయ్య లగ్న ఏళ్ల నాటి శని ఏర్పడటం వలన ఆర్థికపరంగా అనారోగ్యకరంగా కొన్ని రాశుల వారు ఇబ్బందులు పడవచ్చును . ఇటువంటి పరిస్థితుల నుంచి బయటపడాలి అంటే దైవ ఆరాధన చేసుకొనుట మంచిది. జాతకరీత్యా గోచార రీత్యా దశ అంతర్దశల రీత్య అన్ని రాశుల వారికి బాగుండాలని, వ్యవసాయం, వ్యాపారం, పశు, పాడిపంట ,సుభిక్షంగా ఉండాలని అందరికీ దీర్ఘ ఆయురారోగ్యాల కలగాలని, లోకకల్యాణార్థం శ్రీ జమదగ్ని సమేత శ్రీ రేణుక అంకమ్మ దేవాలయంలో 29 తేదీన మధ్యాహ్నం నుండి హోమాలు నిర్వహిస్తామని ఆలయ వాస్తు జ్యోతిష్య సిద్ధాంతి తన్నీరు మధుబాబు తెలిపారు.



## కూటమి ప్రభుత్వ నాయకుల ప్రలోభాలకు లోను కావద్దు

### వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి వాకాడు, చిట్టమూరు, కోట మండలాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకుల ప్రలోభాలు, ఒత్తిళ్లకు ఎవరు లోను కావద్దని సూచించారు. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. అంతేగాక అధికార అండతో రాజకీయ దుర్వినియోగానికి కూటమినేతలు పావులు గదుపుతున్నట్లు వెల్లడించారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. త్వరలో వైసీపీకి మంచి రోజులు రానున్నాయని, కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను ఎదుర్కోవడానికి నేను, మన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.

## వైభవంగా అన్నమయ్య 522వ ఆరాధనోత్సవం అలరించిన అన్నమయ్య సంకీర్తనా విభావరి

### - అభినవ అన్నమాచార్యులు - గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌కు నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

తొలి తెలుగు వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమయ్య 522వ వర్ధంతి సభ శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరం లోని అన్నమయ్య విగ్రహ సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ.మురళీ కృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని 32వేల సంకీర్తనలతో సేవించి తరించిన పరమభాగవత శిఖామణి అన్నమయ్య అని శ్లాఘించారు. ఈ సందర్భముగా దాదాపు 600 అన్నమయ్య కీర్తనలను స్వర కల్పన చేసి అన్నమయ్య మానస పుత్రుడైన అభినవ అన్నమాచార్యులు ఇటీవల స్వర్గస్తులైన స్వర్గీయ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంగీత సాహిత్య సేవలను కొనియాడుతూ వారి గాత్రం అజరామరమని కీర్తించారు. ప్ర ర సం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య విరచిత సంకీర్తనలు లలితసుమధురమై తెలుగు సాహితీ రంగాన స్థిరమై నిలిచాయన్నారు. గరిమెళ్ళ వారి మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు అని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తూనుగుంట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ అన్నమయ్య గొప్ప సామాజిక దార్శనికుడు అని శ్లాఘించారు. కార్యక్రమం లో భాగంగా దేవస్థాన అర్చకులు సుధాకర్ స్వామి అధ్వర్యంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జరిగిన సంగీత విభవారిలో గాయకులు మా మూర్తి, గుర్రం కృష్ణ, బదరీ రంగనాథ్, ఆకుల శ్రీను, ఈదుల చిన్ని కృష్ణ, వేంకట సుబ్బయ్య తదితరులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ ఆర్. ప్రసాద రావు, డి. ప్రసన్న కుమారి, పి. జానకి రామ్, ఒ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలి

### బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 26)

ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న మీడియా రంగంపై దాడులు చేయటం హేయమైన చర్య అని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మీడియా రంగం పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తహసీల్దార్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటి కోసం దినపత్రికలో గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్‌గా పనిచేస్తున్న గంగాధర్‌ని బెదిరించటం, అంతేగాక భౌతిక దాడులకు ప్రయత్నించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల జర్నలిస్టులపై జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని వార్తలు రాసిన విలేకరిపై దాడి చేయడం చాలా దారుణమన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, రేపటి కోసం జిల్లా బ్యూరో చాన్ భాష, బండ్రెడ్డి గోపి, చీమల దీన్నే నారాయణ, మద్దిబోయిన గోపి, సుభాని, జోగి సువర్ణ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, చప్పిడి వెంకట్రావు, జంగం దాసు, కత్తి రాజు, షాహిహాన్, పులిపాటి రాజు, వీరేష్, షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

### జిల్లా రెవెన్యూ అధికారి జే ఉదయభాస్కరరావు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

మైనారిటీల వాటా 15% తగ్గకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జే ఉదయభాస్కరరావు అధికారులను కోరారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీల భాగస్వామ్యంపై త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీల వాటా కనీసం 15% తగ్గకూడదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల రేషనల్లైజేషన్ ప్రక్రియ కొనసాగుతున్నందున, మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతాల్లో అవసరమైనచోట ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా మైనార్టీ వర్గాలు అధికంగా ఉన్నచోట నూతన అంగన్వాడి సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టైలరింగ్, బ్యూటిషన్ వంటి సాంప్రదాయ కోర్సులతోపాటు జూట్ బ్యాగ్స్ తయారీ, ఎంబ్రాయిడరీ వర్క్ వంటి వాటిలో శిక్షణ మైనారిటీ లకు ఇప్పించాలన్నారు. అలాగే మైనారిటీలకు సాంకేతి శిక్షణ అందిస్తే జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మైనారిటీ కార్మికులను ఈ - శ్రమ్‌లో నమోదు చేసుకునేందుకు కార్మిక శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 28 న ఇఫ్తార్ విందు**

రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడి హైఫా, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకటసుబ్బయ్య, మెప్మా పిడి రాధమ్మ, మైనార్టీ వ్యవహారాల ఎన్‌జిఓ అహ్మద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మృతిపై విచారణ చేపట్టాలి

### సబ్ కలెక్టర్‌కు వీరేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మండల వైసీపీ అధ్యక్షుడు నన్నం పోతురాజు ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)



మండలంలోని వీరపల్లి గ్రామ సచివాలయం నందు గ్రామానికి చెందిన గిరిజనలు(యానాది కులము)అటవీ భూములలో సాగు చేసుకుంటున్న భూములపై హక్కు కలిగించే దానికి అటవీశాఖ, ఐటీడీఏ ,ఎస్సీ కార్పొరేషన్, సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈసమావేశ అనంతరం గ్రామంలో ఇటీవల గ్రామంలో గొర్రెలు చనిపోవడం వలన అవి కలుషిత నీరు తాగడం వలన చనిపోయి ఉంటాయని ఉలవపాడు పోలీస్ స్టేషన్ నందు గొర్రెలు యజమానితో కలిసి కొందరు ఫిర్యాదు చేశారు. మంగళవారం గ్రామంలో పెద్ద చెరువులోని నీటిని, మంచినీటి బావులలో నీరును, ప్రజలు గాని, పశువులకు (గొర్రెలు మేకలు ఆవులు గేదెలకు )గాని తాగునీటి క్రింద వాడకూడదని, అవి కలుషితమైనవని ఠాంఠాం (చాటింపు)ద్వారా ప్రజలకు తెలిపారు. ఈ విషయంపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నందున ఈ విషయం మీద సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోమని సబ్ కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు రూపంలో తెలిపారు వీరేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మండల వైసీపీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలిశెట్టి రాజశేఖర్ నా ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు

### సహకార సంఘం కార్యదర్శి వలేటి మనోజ్ కుమార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

పొన్నలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శిగా పని చేస్తున్న తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు పోలిశెట్టి రాజశేఖర్ కుట్ర పన్నుతున్నారని సహకార సంఘం కార్యదర్శి వలేటి మనోజ్ కుమార్ వాపోయారు. సహకార



సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్ సంఘ సభ్యులతో కలిసి ఒంగోలులోని జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మనోజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఒంగోలులోని డి సి ఏ ఓ పోలిశెట్టి రాజశేఖర్ తనను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తమ సంఘం పరిధిలో ఎలాంటి అక్రమాలు జరగనప్పటికీ అటెండర్ ద్వారా కావాలని పిటిషన్లు వేసి తన ప్రతిష్టతను దెబ్బ తీస్తున్నారన్నారు. ఆయన వద్ద పనిచేసే అటెండర్ తనపై ఫేక్ పిటిషన్లు వేయించారని, ఇందుకు సంబంధించి తనవద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. ఈ విషయమై తాను ఫిర్యాదు చేస్తే, ఆ అటెండర్‌పై అధికారిగా ఉన్న పోలిశెట్టి రాజశేఖర్ ను విచారణ అధికారిగా వేయడం వల్ల వాస్తవాలు వెలుగులోకి రావన్నారు. జిల్లా సహకార అధికారి స్పందించి విచారణ అధికారిని మార్చి వాస్తవాలు నిగ్గు తేలేలా చూడాలని మనోజ్ కుమార్ కోరారు. అర్జీ ఇచ్చిన ఇచ్చిన వారిలో జి. రామాంజి రెడ్డి, శంకర్, రాజేశ్వరరెడ్డి, తేజ, హరికృష్ణ, మధు, హనుమంతురావు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు బహుకరించిన ముండ్లపాడు పంచాయతీ యువత




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 26)

గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా, వాటిని ఛేదించడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఉపయోగం ఉంటుందని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కోరారు. అందుకు స్పందించి ముండ్లపాడు గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం కోసం పది కెమెరాలను గిద్దలూరు అర్బన్ సీఐకి అందించారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు పంచాయతీ ఉప సర్పంచ్ కడియం శేషగిరి, అరిగేల నారాయణ, ముండ్లపాడు ఓబుళపతి, తిమ్మారాజు చెరువు చైర్మన్ నల్లగట్ల నర్సయ్య, చిన్నా, పవన్‌లు పాల్గొన్నారు. వీటిని ముండ్లపాడులోని పలు సెంటర్‌లలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ఉండాలి
## వినుకొండలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
## ప్రజా దర్బార్‌కి విశేష స్పందన







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 26)

ప్రజా సమస్యల పట్ల అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారంలో వినుకొండ నియోజకవర్గాన్ని, పల్నాడు జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారాయన. అదే స్ఫూర్తితో ఇకపై వారం వారం, ప్రతి బుధవారం వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో బుధవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మట్లాడారు చీఫ్ విప్ జీవీ. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనంతో జీతాలు తీసుకునే ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వినతుల్లో వచ్చే ప్రతిసమస్యను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రజలంతా ఏ నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని భారీ ఆధిక్యంతో అధికారంలోకి తెచ్చారో దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమవద్దకు వచ్చే అర్జీలను స్కాన్ చేసి అధికారికులకు కూడా పంపిస్తున్నామని తద్వారా రికార్డులు పక్కాగా ఉండి యంత్రాంగంలో కూడా జవాబుదారీతనం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రజాదర్బార్ నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తామందరికీ ఆదర్శంగా పేర్కొన్నారు. పంచాయతీ సర్పంచ్‌లు, వీఆర్వోలు, మండలస్థాయి అధికారులు కూడా ఇకపై ప్రజాసమస్యల పరిష్కారంలో భాగం కావాలని సూచించారు. ఇలా ప్రజల అర్జీల ద్వారా ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయినందుకు సంతోషంగా ఉందన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున్ రావు ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 26)

వినుకొండ 1వ వార్డు పరిధిలోని వెన్నపూస కాలనీలో ఈ నెల 25న జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబాలకు రూ.3 వేల చొప్పున నగదు సాయం, వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. వినుకొండలోని కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు అగ్నిప్రమాద బాధితులు తిరుమల శ్రీను, తిరుమల రమణయ్య, తిరుమల గోవింద్ కు సాయం అందజేశారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందించారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన జీవీ ఆంజనేయులుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్, పీవీ సురేష్, మురళీకృష్ణ, వడితె శ్రీను నాయక్, పొన్నూరు చిన్నా, షేక్ ఖాసిం, గంధం సుబ్బారావు, తిరుమల రాజు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి కార్యాలయంలో కోలాహలం
### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారితో సందడి నెలకొంది. సర్వేపల్లి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సోమిరెడ్డి అభిమానులు తరలివచ్చారు. విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పేదల కోసం దుప్పట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి యువత అభిమానం చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వియానీ హెూంలోని పలువురు చిన్నారులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైద్యుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయిళ్లు అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 26)

యర్రగొండపాలెం మండలం వీరభద్రపురం ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నట్టు ఆరుగురిని అదుపులో తీసుకొని వారి నుండి పదివేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు వ్యక్తులని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ చౌడయ్య తెలిపారు.



# ప్రజల కష్టంలో ఆత్మబంధువులా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ
## 30 మంది బాధితులకు రూ.24.40 లక్షల విలువైన చెక్కులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 26)

రాష్ట్రంలోని ప్రజల ప్రతికష్టంలో ఆత్మబంధువులా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా క్రమం తప్పకుండా అందిస్తున్న ఆర్థిక సహాయాలే అందుకు నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అధికారం అంటే అనుభవించేది కాదు సేవ చేసే అవకాశం అన్న భావనతో ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటామన్న మాట మేరకు ప్రతిఒక్కరిని ఆదుకుంటూ వస్తున్నామన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. వినుకొండ నియోజకవర్గానికి చెందిన మొత్తం 30 మంది బాధితులకు 24.40 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ.. కష్టం చెప్పుకుంటే చాలు సీఎంఆర్ఎఫ్ నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తున్నారని గుర్తు చేశారు. అలా ఇప్పటివరకు 11,626 మందికిపైగా రూ.157 కోట్లకు మించి ఆర్థిక సాయం చేశారని, సరాసరిన ఒక్కొక్కరికి సుమారు లక్షా 36 వేల సాయం చేశారని, సీఎం చంద్రబాబు మానవతా దృక్పథానికి ఇది నిదర్శనమన్నారు. ప్రజల కోసం అధికారంలోకి వచ్చి... వారి అండగా ఉంటున్న ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, నాయకులు పాల్గొన్నారు.





# 44వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 26)







నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 44వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం 1వ డివిజన్, కోడూరుపాడు కల్తీ కాలనీ నుంచి ప్రారంభమైంది. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, మహిళలు నుదుట తిలకం దిద్దారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కోడూరు రాజేష్ రెడ్డి, గంగి జయరామిరెడ్డి, తంబి శ్రీనివాసులు, కుడుముల చిరంజీవి, జావిద్, కల్లూరు మోహన్, బోడేదుల సునీల్, రామిరెడ్డి రమేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తంబి వెంకటరమణయ్య, పోరిని సీనయ్య, లక్ష్మయ్య, షేక్ షారుక్, రామిరెడ్డి జయ ఓబుల్ రెడ్డి, సర్వేపల్లి సుకుమార్, ఆమలూరు సుమంత్, తగరం మల్లికార్జున, మరియు 1వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య పై ప్రత్యేక దృష్టి - సిడిపిఓ







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 26)

పూర్వ ప్రాథమిక విద్య పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్వ ప్రాథమిక విద్య బలోపేతంకు పాటుపడాలని సిడిపిఓ సరోజిని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, వెలిగండ్ల ప్రాజెక్టుల పరిధిలో పోషణ్ బి పడాయి బి కార్యక్రమాన్ని మూడు రోజులుగా నిర్వహించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు శారీరక, మానసిక మేధాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు దోహదపడాలన్నారు. ఆటపాటలతో కూడిన విద్యను పిల్లలకు నేర్పించాలని సిడిపిఓ కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 0 - 5 సంవత్సరాల పిల్లలకు ప్రతి నెలా ఎత్తు, బరువు తీసి వారి ఎదుగుదలకు సరైన పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రత్యేకమైన సెంటర్ నందు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల పిల్లలను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన టిఎల్ఎం లను కార్యకర్తలు తయారు చేయడం జరిగింది. ఈ శిక్షణా తరగతులను సూపర్ వైజర్‌లు కె సుమతి, పద్మజ, పార్వతి, జరీనా, మల్లేశ్వరి, ధనలక్ష్మిల నిర్వహణలో జరిగింది.

## కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోషన్ బి, పడాయి బి శిక్షణ



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 26)

కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోషన్ బి పడాయి భి శిక్షణ కార్యక్రమం మూడో రోజు సందర్భంగా బుధవారం సిడిపిఓ మాధవి లత ఆధ్వర్యంలో మండల సూపర్వైజర్ టి.విక్టోరియా రాణి అంగన్వాడీ శిక్షణ ఇచ్చారు. మూడు సంవత్సరాల చిన్నారులకు వచ్చే లోపాలను గుర్తించి, దీని ద్వారా చిన్నారుల వచ్చే అంగవైకల్యాన్ని నివారించవచ్చున్నారు. తల్లులకి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

# జేసీబీ సాయంతో మట్టి తొలగింపు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 26)
కొండేపి పంచాయతీలో డిపో నుంచి జండా చెట్టు వరకు రోడ్డుమీద రోడ్డు మధ్యలో డివైడర్ల పక్కన మట్టి పేరుకుపోయింది. రోడ్డుకి ఇరువైపులా నీరు నిలబడిపోవడంతో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతుంది. నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రటరీ డిపో సెంట్ నుండి జెండా చెట్టు వరకు రోడ్డు పైనున్న పేరుకుపోయిన మట్టిని జెసిబి సాయంతో తొలగించి, రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను స్వచ్ఛభారత్ స్వచ్ఛ దినస్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకు పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్‌రావు మట్టిని తొలగించిన తర్వాత రోడ్డు ఇరువైపులా పేరుకపోయిన చెత్తను తొలగించడంతో సిమెంటు రోడ్డు విశాలంగా కనబడడంతో కొండపి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కందులు, శనగలు కొనుగోళ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 26)
తర్లుపాడు మండలం నందు ఎపి మార్క్‌ఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు, శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు, శనగలు కొనుగోలులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే తర్లుపాడు సహకార సొసైటీ జనసేనకు కేటాయించడం పై మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు భాషాపతిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వెలుగొండారెడ్డి, కందుల రోహిత్‌రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, గుంటు రత్నకుమార్, వెలుగు కాశీరావు, సూరే సువర్ణ, మహేష్, సునీల్, టిడిపి తర్లుపాడు గ్రామ అధ్యక్షులు సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, మేకల వెంకట్, కాలంగి శ్రీను, గోసు వెంకటేశ్వర్లు, మండల అగ్రికల్చర్ అధికారులు, సహకార సొసైటీ కార్యదర్శి వారి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా నూతన బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవం




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 26)
తిరుపతి జిల్లా తడ మండలంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం భవనాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజెపి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి సంక్షేమంలో ఎంతో పురోగతి సాధించిందని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫోర్ కమిటీ సభ్యులు ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, తడ మండల, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్ల పెంపుదలపై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)
దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో గత 5 సంవత్సరాలలో భూమి, నీటిలో వేసిన ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు, నిర్వహణకు- నిర్మాణానికి నిధుల మంజూరు, అనుసంధానించబడిన గ్రామ పంచాయితీలు, నిర్మాణంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానమిస్తూ 2019-20 నుండి 2023-24 వరకు "భారత్ నెట్ ప్రాజెక్టు" క్రింద దేశం మొత్తంలో 3,65,085 కి.మీ. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు నిర్మించబడగా, ఆంధ్రప్రదేశ్ లో 55,245 కి.మీ ప్రకాశం జిల్లాలో 5,481 కి.మీ. నిర్మించడం జరిగిందని, దేశం మొత్తంలో రూ. 22,325 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 1,379 కోట్లు లైన్ల నిర్మాణానికి వినియోగించబడిందని తెలిపారు. 28-02-2025 నాటికి దేశం మొత్తంలో "భారత నెట్ ప్రాజెక్టు కింద 2,09,291 గ్రామ పంచాయితీలు ఆప్టికల్ ఫైబర్ సేవలు అందించేందుకు సిద్ధం చేయబడగా, ఆంధ్రప్రదేశ్‌లో 13,035, ప్రకాశం జిల్లాలో 1,034 గ్రామ పంచాయితీలు సిద్ధం చేయబడ్డాయని కేంద్ర మంత్రి తెలిపారు.

# అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవం సీఎం చంద్రబాబు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాసరి మధుసూదన్‌రావుకు సీఎం సహాయ నిధి అందజేత

## రూ.7 లక్షల ఎల్‌ఓసి ఆర్థిక సాయం మేలు మరువబోమంటున్న బాధితులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 26)
అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నారా చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలియజేశారు. సోమవారం పట్టణ పరిధి నాంచారమ్మ కాలనీకి చెందిన దాసరి మధుసూదన్ రావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పటల్‌లో చేరి ఉన్నారు. నాంచారమ్మ కాలని చెందిన టిడిపి నాయకులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరిన విషయాన్ని , వారి ఆర్థిక స్తోమతను గురించి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దగ్గరకు తీసుకువెళ్లి వివరించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆస్పత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.7 లక్షల ఎల్.ఓ.సి తక్షణమే మంజూరు చేయించి వారి భార్య జ్యోతికి అందజేసారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించి పేద ప్రజల పాలిట ప్రాణదాతగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మేలు మరువబోమంటూ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, చిలకపాటి మధు, గుమ్మ శివ, చుండూరి శ్రీను, చుంచు వేణు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ









(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 26)
పొదిలి పోలీస్ స్టేషన్‌ను దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల గురించి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వివేమన లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్‌తో సమీక్ష సమావేశం





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 26)
కొండపి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లుకి ప్రతి బుధవారం నిర్వహించే సాధారణ రివ్యూ మీటింగ్ లో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్క్ కు సంబంధించిన ఐడీలు మాస్టర్లుకి సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్‌తో ముఖాముఖి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రామాంజనేయులు, ఏపీవో మహాలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,టి ఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి తగిన బోధన పద్ధతులు ఉపయోగించాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 26)
మండలంలోని ముండ్లమూరి వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ బి - పడాయి బి కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలకు సమగ్రమైన నాణ్యమైన ప్రారంభ ప్రేరణ, పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, అభివృద్ధికి తగిన బోధన పద్ధతులను ఉపయోగించటం, ప్రాథమిక విద్యతోపాటు చిన్ననాటి ఆరోగ్య, పోషకాహార సేవలతో సంబంధాలను నొక్కి చెప్పడంపై దృష్టి పెడుతుందని, బాలికల విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అంగన్‌వాడీ కేంద్రాలలో చేయవలసిన కార్యక్రమాలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి సుచరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవాది గెల్లి చౌడేశ్వరారావును సన్మానించిన ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ సంస్థ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, మార్చి 26)
ప్రజహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరావును దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరావు మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఈ ఆధునిక కాలంలో అనేక వత్తిళ్ళ వలన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ధ్యానం చేయడం వలన ఈ సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు వీరారావు, ఆర్టీసీ డీఎం నరసింహారావు, పైడిమర్రి రామచంద్ర, రామడుగు రమేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# వేగేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 26)
బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు వడ్డించారు అనంతరం ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదర, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.